సమర్థవంతమైన పాలన బీఆర్ఎస్‌కే సాధ్యం

● కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

బాలానగర్, నవంబర్ 23 : సమర్థవంతమైన పాలన బీఆర్ఎస్‌కే సాధ్యమని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. గురువారం ఓల్డ్‌బోయిన్‌పల్లి డివిజన్‌కు చెందిన కాంగ్రెస్ నేత దండుగుల అశోక్ తన బృందంతో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సమక్షంలో కార్పొరేటర్ నర్సింహయాదవ్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఆయన వారికి గులాబీ కాండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి కేసీఆర్ భవిష్యత్ తరాలకు ఆదర్శంగా నిలిచేందుకు కృషి చేస్తున్నారని తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వ ఆధ్వర్యంలోనే నీటి పారుదల రంగం ఎంతో మెరుగు పడిందన్నారు. నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేస్తూ అన్ని వర్గాల ప్రజల మన్ననలు పొందుతున్నారని తెలిపారు. పౌరసరఫరాల శాఖలో సైతం ప్రక్షాళన చేసి పారదర్శకంగా నిరుపేదలకు సేవలందిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఇర్ఫాన్, హరినాథ్, మక్కల నర్సింగ్, ఖదీర్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే కృష్ణారావు, కార్పొరేటర్ నర్సింహయాదవ్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్ నేత దండుగల అశోక్ బృందం

ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావుకే మా మద్దతు..

కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావుకే మద్దతు తెలియజేస్తున్నట్లు ఓల్డ్‌బోయిన్‌పల్లి నాయీ బ్రాహ్మణ సంఘం సభ్యులు, స్కూల్ వ్యాన్ డ్రైవర్స్ అసోసియేషన్ సభ్యులు గురువారం ఓల్డ్‌బోయిన్‌పల్లి ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కార్పొరేటర్ ముద్దం నర్సింహయాదవ్ సమక్షంలో ప్రకటించారు. కార్యక్రమంలో ఆయా సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

మాధవరం కృష్ణారావుకే మా మద్దతు

కేపీహెచ్‌బీ కాలనీ, నవంబర్ 23 : కూకట్‌పల్లి నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మాధవరం కృష్ణారావుకు కూకట్‌పల్లి మెడికల్ షాప్ యజమానులు సంపూర్ణ మద్దతును తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కృష్ణారావు మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ పదేండ్ల పాలనలో ఆరోగ్యవంతమైన తెలంగాణగా తీర్చిదిద్దారని.. కరోనా విపత్కర పరిస్థితుల్లో ప్రజలందరికీ అండగా నిలిచారని కొనియాడారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నేతలు బలవంతరెడ్డి, అంబటి సునీల్, మెడికల్ షాప్ యజమానులు ఉన్నారు.

ఎమ్మెల్యే కృష్ణారావుకే మద్దతు తెలియజేస్తున్నట్లు కార్పొరేటర్ నర్సింహయాదవ్ సమక్షంలో ప్రకటించిన ఓల్డ్‌బోయిన్‌పల్లి నాయీ బ్రాహ్మణ సంఘం సభ్యులు

ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావుకు సంపూర్ణ మద్దతును తెలుపుతున్న మెడికల్ షాప్ యజమానులు

పకడ్బందీగా ఎన్నికల ఏర్పాట్లు

జేఎన్‌టీయూహెచ్‌లో ఈవీఎంలతో మాక్ పోలింగ్‌ను పరిశీలిస్తున్న ఆర్‌వో టి.శ్యాంప్రకాశ్

కేపీహెచ్‌బీ కాలనీ, నవంబర్ 23 : కూకట్‌పల్లి నియోజకవర్గంలో పకడ్బందీగా పారదర్శకంగా ఎన్నికలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయడం జరుగుతుందని రిటర్నింగ్ ఆఫీసర్ టి.శ్యాంప్రకాశ్ అన్నారు. గురువారం జేఎన్‌టీయూహెచ్ వర్సిటీలోని క్లాస్‌రూమ్ కాంప్లెక్స్‌లో ఎన్నికల మాక్ పోలింగ్‌ను నిర్వహించడంతో పాటు ఈవీఎంల పంపిణీపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల ప్రక్రియలో భాగంగా ఓటరు జాబితాలోని ప్రతి ఒక్కరికి ఓటరు స్లిప్పులను బీఎల్‌వోలు ఇంటింటికి తిరిగి పంపిణీ చేస్తున్నారని కొత్తగా దరఖాస్తు చేసుకున్నవారికి ఎపిక్ కార్డులు కూడా పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. అలాగే ఎన్నికల నిర్వహణ కోసం ఉపయోగించే ఈవీఎం, వీవీప్యాట్‌లతో మాక్ పోలింగ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఏఈఆర్వోలు, సిబ్బంది ఉన్నారు.

అభివృద్ధి చేసిన వారిని ఆదరించండి

ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావుకు మద్దతుగా కార్పొరేటర్లు, బీఆర్ఎస్ నేతల ప్రచారం

కేపీహెచ్‌బీ కాలనీ, నవంబర్ 23 : కేపీహెచ్‌బీ కాలనీలో వేలాది కోట్లతో అభివృద్ధి పనులు చేసిన మాధవరం కృష్ణారావును మరోసారి ఆదరించాలని కార్పొరేటర్ మందడి శ్రీనివాస్‌రావు అన్నారు. గురువారం ఇంటింటికి ప్రచారంలో భాగంగా డివిజన్ పరిధిలోని ఎన్ఆర్ఎస్ఏ కాలనీ, భగత్‌సింగ్‌నగర్ ఫేజ్-2, సీబీసీఐడీ కాలనీ, డైమండ్ ఎస్టేట్స్, మెడోల్యాండ్, వసంతనగర్ కాలనీలలో కార్పొరేటర్ శ్రీనివాస్‌రావు బీఆర్ఎస్ పార్టీ నేతలతో కలిసి విస్తృతంగా ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ పాలనలో హైదరాబాద్ నగరం ఆదర్శవంతంగా అభివృద్ధి చెందిందని, పేదలందరికీ సంక్షేమ ఫలాలు అందాయన్నారు. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండే కృష్ణారావుకు భారీ మెజార్టీని అందించాలని కోరారు. కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు కృష్ణారెడ్డి, అడుసుమల్లి వెంకటేశ్వర్‌రావు, వెంకట్‌రెడ్డి, శివారెడ్డి, సాయిశ్రీనివాస్, పాతూరి గోపి, ఎర్ర నాగేశ్వర్‌రావు, స్థానిక నేతలున్నారు.

హ్యాట్రిక్ సాధించడం ఖాయం

బాలానగర్, నవంబర్ 23 : కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు హ్యాట్రిక్ సాధించడం ఖాయమని ఫతేనగర్ డివిజన్ కార్పొరేటర్ పండాల సతీశ్‌గౌడ్ ధీమా వ్యక్తం చేశారు. గురువారం కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు గెలుపే లక్ష్యంగా ఫతేనగర్ డివిజన్లో ఇంటింటి ఎన్నికల ప్రచారాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా డివిజన్ పరిధి శివశంకర్‌నగర్‌లో ఇంటింటి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ నెల 30వ తేదీన జరిగే శాసనసభ ఎన్నికలలో కారుగుర్తుకు ఓటు వేసి కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావును గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో కంచి భిక్షపతి, తిరుపతి, బస్వరాజ్, బాలకృష్ణ, సాయినాథ్ గౌడ్, శ్రీను, విజయ్, రాముగౌడ్, లతీఫ్, శిల్పగౌడ్, బాలమణి, జ్యోతిగౌడ్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కేపీహెచ్‌బీ కాలనీలో ఇంటింటి ప్రచారంలో కార్పొరేటర్ మందడి శ్రీనివాస్‌రావు, బీఆర్ఎస్ నేతలు

అభివృద్ధి చేసిన వారిని ఆదరించండి

కేపీహెచ్‌బీ కాలనీ, నవంబర్ 23 : బాలాజీనగర్ డివిజన్‌లో అభివృద్ధి చేసిన మాధవరం కృష్ణారావును మరోసారి ఆశీర్వదించాలని కార్పొరేటర్ పగుడాల శిరీషాబాబురావు అన్నారు. గురువారం బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మాధవరం కృష్ణారావు గెలుపు కోసం అంజనేయనగర్‌లో ఇంటింటికి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. కాలనీలో డ్రైనేజీ, తాగునీటి సమస్యలను పరిష్కరించి అంతర్గత రోడ్లను సీసీ రోడ్లుగా అభివృద్ధి చేసిన ఘనత కృష్ణారావుకే దక్కుతుందన్నారు. కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు ప్రభాకర్‌గౌడ్, బీఆర్ఎస్ పార్టీ నేతలు ఉన్నారు.

కృష్ణారావుకు భారీ మెజార్టీని అందించాలి

కష్టాలలో అండగా ఉండే మాధవరం కృష్ణారావును భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ అన్నారు. గురువారం కూకట్‌పల్లి డివిజన్ పరిధిలో ఇంటింటికి తిరుగుతూ కారు గుర్తుకు ఓటెయ్యాలని ప్రచారం చేశారు. కూకట్‌పల్లి గ్రామంలో పుట్టిపెరిగిన నాయకుడు కృష్ణారావు అని.. మన సమస్యలను పరిష్కరించిన నాయకుడికి అండగా ఉండాలని కోరారు. ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు ఓటేయాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నేతలు వాసుదేవరావు, సంతోష్, ప్రభాకర్, బొట్టు విష్ణు తదితరులున్నారు.

కర పత్రాలు పంపిణీ చేస్తూ ఎన్నికల ప్రచారం చేస్తున్న ఫతేనగర్ కార్పొరేటర్ సతీశ్‌గౌడ్

అంజనేయనగర్‌లో ఇంటింటి ప్రచారంలో కార్పొరేటర్ శిరీషాబాబురావు, బీఆర్ఎస్ పార్టీ నేతలు

కూకట్‌పల్లిలో ఇంటింటికి ప్రచారంలో కార్పొరేటర్ సత్యనారాయణ , బీఆర్ఎస్ పార్టీ నేతలు